


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 19 నవంబర్ 2023




# తెలంగాణలో జనసేన ప్రాతినిధ్యం ఉండాలి



★ తెలంగాణ పోరాట స్ఫూర్తిని గౌరవించే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్
★ కలసికట్టుగా తెలంగాణలో జనసేన జెండా ఎగురవేద్దాం
★ రాష్ట్రం వచ్చిన వెంటనే సమయం ఇవ్వాలనే గత ఎన్నికల్లో పోటీ చేయలేదు
★ 26న కూకట్ పల్లిలో శ్రీ పవన్ కళ్యాణ్ బహిరంగ సభ
★ కూకట్ పల్లిలో జనసేన ఐటీ మిత్రుల సమావేశంలో పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'తెలంగాణ పోరాటాన్నీ, చైతన్యాన్నీ, స్ఫూర్తినీ ప్రతి సందర్భంలోనూ తలచుకుని గౌరవించే నాయకుడు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. తెలంగాణ అభివృద్ధి తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఎంతో గౌరవం ఇస్తారు. తెలంగాణ నడిబొడ్డున జనసేన ప్రస్థానం మొదలైంది. ఈ అభివృద్ధి క్రమంలో మనందరి భాగస్వామ్యం ఉంది అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు బలంగా నమ్ముతారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా జనసేన ప్రాతినిధ్యం ఉండాలనే బలమైన ఆశయంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామ'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. హైదరాబాదులోని కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి జనసేన పోటీ చేస్తున్న తరుణంలో పార్టీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఐటీ మిత్రుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "తెలంగాణ అభివృద్ధి గురించి, భవిష్యత్తు గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి స్పష్టమైన అవగాహన ఉంది. ఆంధ్ర ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితేనే అక్కడ నుంచి తెలంగాణకు యువత వలసలు తగ్గుతాయని, దీంతోనే తెలంగాణ ఆకాంక్షలు పూర్తిగా నెరవేరుతాయి అన్నది శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన. ఇదే విషయాన్ని ఆయన చాలా సందర్భాల్లో చెప్పారు. తెలంగాణ యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలంటే కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్ నుంచి వలసలు ఆగాలి. అలా ఆగాలి అంటే కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జరగాలి. ఆంధ్రాలో అవినీతిరహిత పాలన కోసం, పారదర్శకత కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు కృషి చేస్తున్నారు. దేశమంతా వెతికినా సరే శ్రీ పవన్ కళ్యాణ్ గారి లాంటి గొప్ప నాయకుడు మనకు కనిపించదు. ఆయన ఆలోచన సరళి, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన అమూల్యం.

★ ఇన్ఫోసిస్ విశాఖ ఆఫీసుకి రోడ్డు కూడా వేయలేదు

అక్కడి వైసీపీ పాలకులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో, ఇండోసోల్ అనే కంపెనీకి ఏకంగా 8 వేల ఎకరాలకు పైగా ఎలా కట్టబెట్టారో చూస్తున్నాం. ఐటీ కంపెనీలు లేక, అభివృద్ధి ఆగిపోయి ఆఖరికి ఇన్ఫోసిస్ ఏర్పాటు చేసిన శాటిలైట్ కార్యాలయాన్ని కూడా తామే తెచ్చినట్లు అక్కడి మంత్రులు చెప్పుకోవడం సిగ్గు చేటు. ఉత్తరాంధ్రలో ఉండి వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసుకున్న శాటిలైట్ ఆఫీస్ అది. ఆ కార్యాలయం ఉన్న ప్రాంతానికి రోడ్డు వేయకుండా ఇబ్బందిపెట్టి ఇప్పుడు వెళ్లి రిబ్బన్ కట్ చేశారు. ఆంధ్ర ప్రాంతంతో పాటు తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇదే జనసేన లక్ష్యం.

★ ఒక అవకాశం ఇవ్వాలనే అప్పట్లో పోటీ చేయలేదు

తెలంగాణ ఏర్పాటు సాకారం కాగానే వెంటనే రాజకీయ పోటీ ఉండకూడదని గత ఎన్నికల్లో పోటీ చేయలేదు. కచ్చితంగా తెలంగాణ పాలకులకు అవకాశం ఇవ్వాలనే కోణంలోనే పోటీ వద్దని శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించారు. తెలంగాణకు ఇప్పుడు జనసేన అవసరం ఉంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత మనం పోటీ చేయకూడదు అని ఏం లేదు. మనం ఎలాంటి తప్పు చేయలేదు. ఇక్కడ నాలుగు రూపాయలు సంపాదిస్తే మూడు రూపాయలు ఇక్కడే పెట్టాం. ప్రజాస్వామ్యాన్ని రక్షించేలా పని చేద్దాం. తెలంగాణ గొప్పగా ఎదిగేందుకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎందరో కృషి ఉంది. ఎన్నో పెట్టుబడులు పెట్టి, ఈ ప్రాంత అభివృద్ధిలో అందరి శ్రమ ఉంది. భవిష్యత్తును నమ్మి ఈ ప్రాంతాల్లో మన ముద్ర వేశాము. దానివల్లనే తెలంగాణలో 9 లక్షల ఐటీ ప్రొఫెషనల్స్ ఉంటే, ఆంధ్రలో కేవలం 25 వేల మంది మాత్రమే ఉన్నారు. ఇక్కడున్న ఎక్కువ మంది ఐటీ ప్రొఫెషనల్స్ పార్టీ అభ్యున్నతి కోసం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

★ ఢిల్లీ వెళ్లి ప్రజల కోసమే అడిగారు

2019 ఎన్నికల అనంతరం వైసీపీ దాష్టిక పాలన మొదలైన తర్వాత 2020లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, నేను ఢిల్లీ వెళ్ళినపుడు కేంద్ర పెద్దల వద్ద ప్రజల సమస్యల కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రస్తావించారు. అమరావతి రైతుల వేదనను, వైసీపీ పెడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. అప్పుడే బీజేపీ పెద్దలు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలిసి పని చేద్దాం అని సూచించారు. అలాగే 2014లో దేశ ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ గారు రావాలని భావించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు దేశానికి సుస్థిర ప్రభుత్వం ఉంటేనే దేశం పురోగమిస్తుందని నమ్ముతారు. దేశం ఆర్థికంగా ముందుకు వెళ్లడమే కాకుండా, భద్రంగా ఉండాలంటే బలమైన నాయకత్వం అవసరం అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు నమ్ముతారు. కూకట్ పల్లి అతి పెద్ద నియోజకవర్గం. పార్టీకి మంచి పట్టున్న ప్రాంతం. కష్టపడే శ్రీ ప్రేమ్ కుమార్ గారి లాంటి వ్యక్తి పార్టీ ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్తారని నమ్ముతున్నాను. పార్టీ ఐటీ విభాగం కూడా ఆయనకు తోడుగా ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 26వ తేదీన కూకట్ పల్లిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి బహిరంగ సభ ఉంటుంది. శ్రీ అమిత్ షా గారితో కలిసి ప్రచారంలో పాల్గొంటారు. ఈ ఎన్నికల్లో బలంగా ముందుకు వెళ్లేందుకు కలసికట్టుగా ముందుకు వెళ్లాలి. కూకట్ పల్లిలో జనసేన పార్టీ కార్యాలయం పెట్టి, పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా పని చేద్దాం" అన్నారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బొంగునూరి మహేందర్ రెడ్డి, ఐటీ విభాగం చైర్మన్ శ్రీ మిరియాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి శ్రీ సాగర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ రాధారం రాజలింగం, పార్టీ నేతలు శ్రీ మలినేడి తిరుమలరావు (బాబీ), శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ పిసిని చంద్రమోహన్, శ్రీ మండలి రాజేష్, శ్రీ మైఫోర్స్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

ఆదివారం, 19 నవంబర్ 2023




## జనసేన ఐటీ – ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి నియోజకవర్గం, వైష్ణవి హోటల్ గ్రాండ్ నందు పి.ఎ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన జనసేన ఐటీ మిత్రుల సమావేశానికి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారిఉ మాట్లాడుతూ జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన అందరికి నమస్కారం.ఐ టీ మిత్రులందరికీ నా విన్నపం మన గుర్తు గాజు గ్లాస్ గుర్తును జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. జనసేన ఇక్కడ గెలిస్తే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మారుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ కూడా జనసేన పార్టీకి స్వచ్ఛందంగా పనిచేసి మొత్తానికి కూకట్పల్లి నియోజకవర్గాన్ని గెలిపించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీ అధ్యక్షులు మిర్యాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, ప్రచార కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసరరావు (కె.కె), ప్రోటోకాల్ చైర్మన్ బాబీ, బోలిశెట్టి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి సాగర్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, ఐటీ మిత్రులు, స్టేట్ ఐటి కో–ఆర్డినేటర్ పెన్నమరెడ్డి నాగబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐటి కో–ఆర్డినేటర్ గాలిదేవర తమ్మేష్ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరింత సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చాను






శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి నియోజకవర్గం,బేగంపేట్ డివిజన్, శ్యామ్ లాల్ బిల్డింగ్ లో వేంచేసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక( గణేష్ టెంపుల్ ) దేవాలయం సందర్శించి, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, శనివారం ఉదయం పాదయాత్రను బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించడం జరిగింది. బేగంపేట్ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీతో పాదయాత్రను ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను ముందుగా భారీ గజమాలతో సత్కరించి బేగంపేట్ డివిజన్ నాయకులు, టాటా చారి కాలనీ, మేజెస్టిక్ మన్షన్, ప్రకాష్ నగర్, మయూరి మార్గ్, మాతాజీ నగర్ వరకు పాదయాత్రను కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో బేగంపేట్ డివిజన్లో గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని మెయిన్ రోడ్డు మీద నుండి పోతూ ఉంటే బేగంపేట డివిజన్ చాలా అభివృద్ధి జరిగిందని అనుకుంటారు. కానీ అభివృద్ధి జరగలేదు. ఏ నాయకుడు వచ్చినా ఈ డివిజన్ ను అభివృద్ధి చేసింది శూన్యం. ఈ అధికార పార్టీ నాయకులు ఎక్కడ కబ్జా చేద్దాం అని చూస్తారు తప్ప అభివృద్ధి అనేది చేయరు. నేను రాజకీయాల్లోకి వచ్చింది, డబ్బు సంపాదన కోసం కాదని, నేను ఎక్కడి నుంచో వచ్చిన వాడిని కాదు. నేను స్థానికంగా గత 30 సంవత్సరాల నుంచి కుకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాను. నిత్యం ఈ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోనే ఉంటూ ఇంకా సేవ చేయాలని రాజకీయాల్లోకి వస్తున్నాను. కూకట్పల్లి నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయట్లేదు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయకుండా మోసం చేశారు. చుట్టూ ఉన్న చెరువులను కబ్జా చేశారు. డ్రైనేజీ సమస్యలతో నిత్యం ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా, ఇక్కడ ఎమ్మెల్యే తమ సొంత వర్గాన్ని అభివృద్ధి చేశారు. ఈసారి అలా తప్పు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రజల మీద ఆధారపడి ఉంది. ఈసారి మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తు మీద వేసి నన్ను అఖండ మెజారిటీతో ఈ కూకట్పల్లి నియోజకవర్గంలో గెలిపించాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, ఎన్. సూర్య ప్రకాష్ రావు, ఎ.సూర్యారావు, యంజాల పద్మయ్య, గంగాధర్ గౌడ్, నందు, సత్యనారాయణ, వంశీ, మంత్రి కళావతి, సునీత, గోవింద్, శ్రీరామ్, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, డివిజన్ నాయకులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ కలయిక



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి నియోజకవర్గం, కె.పి. హెచ్.బి కాలనీ, కె.పి.హెచ్.బి ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ కలయిక కార్యక్రమంలో బిజెపి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి ముఖ్య అతిధిగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ కలయికకు విచ్చేసిన సోదర, సోదరీమణులకు ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారికి అందరికీ ముందుగా నా శుభాకాంక్షలు. కూకట్పల్లి నియోజకవర్గం నుంచి బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఈ ఎన్నికలలో మీ ముందుకు వస్తున్నాను. సీటు తీసుకురావడమే నా వంతు, అది గెలిపించుకోవడం మీ వంతు అని అన్నారు. నేను గెలిస్తే మీరందరూ కూడా గెలిచినట్లే, కావున మీరందరూ నన్ను గెలిపించాలని కోరుచున్నాను. రాజ్యాధికారం దక్కాలంటే ప్రతి ఒక్కరిని కలుపుకుని పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ కలయిక కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 19 నవంబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం





# కూన శ్రీశైలం గౌడ్ ప్రచారంలో పాల్గొన్న నందగిరి సతీష్





శతఘ్ని న్యూస్: తెలంగాణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జనసేన మరియు బీజేపీ బలపర్చిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవనీయులు కూన శ్రీశైలం గౌడ్ ప్రగతి నగర్ మిథిలానగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం అనంత్ కుమార్, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ నందగిరి సతీష్ తో పాటు జనసేన శ్రేణులు, బీజేపీ శ్రేణులు అందరూ కూడా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీఎం రంగా సర్కిల్ ప్రగతినగర్ బీజేపీ కార్యాలయం కాకతీయ హిల్స్ నుంచి బైక్ ర్యాలీ మొదలై ప్రగతినగర్ నుండి ఎలిఫెంట్ సర్కిల్ మిథిలానగర్ కాలనీ మరియు బతుకమ్మ ఘాట్ మరియు మంకీ సెంటర్ మీదగా ర్యాలీ జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 19 నవంబర్ 2023




## జిల్లా స్థాయిలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తాం

శతఘ్ని న్యూస్: తెలంగాణ, మంచిర్యాల జిల్లా, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ సైదాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తన్నీరు మధుకర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్, చెన్నూరు బీజేపీ అభ్యర్థి దుర్గం అశోక్ లను కలవడం జరిగింది. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయిలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తాం. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం నాయకులు ఆవుల సాగర్, యువజన విభాగం ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్ నియోజకవర్గ నాయకులు వడ్లకొండ జీవన్ కుమార్ నాయకులు సురేష్, విజయ్, కిరణ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపికి పట్టం కట్టాలి. పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే, ఓటు వేస్తే మళ్ళీ మోస పోవడం ఖాయం. కేసీఆర్ ఈ ఎన్నికల్లో మంచిర్యాల నీనియోజకవర్గంలో ఇద్దరు వ్యక్తులను నిలబెట్టాడు, ఒకరికి బి ఫామ్ ఇచ్చి, మరొకరికి డబ్బులిచ్చి పోటీలో ఉంచాడు. నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ ఇద్దరు పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారు. గత పాలకుల హయాంలో దోపిడీ జరిగేది, మోడీ పాలనలో దళారులు లేకుండా ప్రజలకు న్యాయం జరుగుతుంది. తెలంగాణలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం. నేను ఎమ్మెల్యేగా గెలిస్తే నా జీతం పేద విద్యార్థుల చదువులకు ఖర్చు చేస్తా అని అన్నారు.



## తాండూరులో పాదయాత్ర నిర్వహించిన నేమూరి శంకర్ గౌడ్


శతఘ్ని న్యూస్: తెలంగాణ, తాండూరు, మల్ రెడ్డి పల్లి హనుమాన్ టెంపుల్ తాండూరు నియోజకవర్గంలో బీజేపీ బలపరచిన జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నేమూరి శంకర్ గౌడ్ జనసేన–బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తాండూరులోని రామ్ మందిర్ ఇందిరా నగర్ నుండీ మల్లప్పమడి, శివాజీ చౌక్ మీదుగా బద్రప్ప గుడి వరకు తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.


## కొత్తగూడెంలో జనంలోకి జనసేన



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కొత్తగూడెం, జనంలోకి జనసేన కార్యక్రమం చేపట్టడంలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్కినేని సురేందర్ జనసేన పార్టీ నాయకులు శనివారం జనంలోకి ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు మరియు బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ సాదిక్ పాషా బిజెపి టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మణ అగర్వాల్ మరియు జనసైనికులు అభిమానులు కార్తీక్, హతిరావు, అనిల్, బాలకృష్ణ, లక్ష్మణ్, మార్గం సందీప్, రాంబాబు, బ్రహ్మం, బాషా, దేవా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





సాటి మనిషి కన్నీళ్లు తుడవలేని
అధికారం ఎందుకు ?




తెలంగాణ శాసనసభ
ఎన్నికలు 2023
జనసేన
శ్రీ నేమూరి శంకర్ గౌడ్
తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం
గాజు గ్లాసు
గుర్తుకే మన ఓటు
/JanaSenaParty




భవిష్యత్తు జెండాని మోయటం కంటే
బాధ్యత ఏముంటుంది.
ఒక తరం కోసం యుద్ధం చేయటం కంటే
సాహసం ఏముంటుంది.
శతఘ్ని న్యూస్

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 19 నవంబర్ 2023